

తలనీలాల వేలం ధర రూ.23 లక్షలు

జడ్చర్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జడ్చర్ల మండలం గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తలనీలాల వేలం ధర రూ.23 లక్షలు పలికింది. శనివారం దేవాలయ ఆవరణలో తలనీలాలు, కొబ్బరికాయలకు టెండర్ ప్రక్రియను నిర్వహించారు. దేవాదాయశాఖ అధికారి వీణాధరి, ఆలయ ఈవో దీప్తిరెడ్డిల సమక్షంలో టెండర్ నిర్వహించారు. తలనీలాల టెండర్‌ను రామన్‌గౌడ్ రూ.23.4 లక్షలకు దక్కించుకున్నాడు. కొబ్బరికాయలు అమ్ముకునేందుకు బాలస్వామి రూ.6 లక్షలా 1,116కు, కొబ్బరి చిప్పలు సేకరించేందుకు సురేశ్ రూ.3.51 లక్షలకు టెండర్ దక్కించుకున్నారు.

పోటెత్తిన.. నామినేషన్లు

సర్పంచ్, వార్డు సభ్యులకు తీవ్ర పోటీ

- ఏకగ్రీవాల కోసం చివరివరకు ప్రయత్నం
- పార్టీ టికెట్ కోసం ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకుల వద్ద మంతనాలు
- కాకర్జాల, అంచన్‌పల్లి గ్రామాలకు సింగిల్ నామినేషన్లు



నవాబ్‌పేటలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న గీత

మహబూబ్‌నగర్, నవంబరు29 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్ ఎన్నికల మొదటి విడత గ్రామాల్లో నామినేషన్ల ఘట్టం ముగిసింది. చివరి రోజు శనివారం పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్‌లకు వందల్లో, వార్డు సభ్యులకు వేలల్లో నామినేషన్లు రావడంతో రాత్రి 12 గంటల వరకు ప్రక్రియ కొనసాగింది. నారాయణపేట జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీలు 67 కాగా, సర్పంచ్ స్థానాలకు 373, వార్డు స్థానాలకు 1,204 నామినేషన్లు వచ్చాయి. నారాయణపేటలో 6 పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఐదు గ్రామ పంచాయతీలకు చివరిరోజు పోటీదారులు పోటెత్తడంతో క్లస్టర్ కేంద్రాలు కిక్కిరిసాయి. చాలామంది క్యూలో ఉండటంతో టోకెన్లు జారీ చేశారు. పలు గ్రామాలలో ఏకగ్రీవం కోసం తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. ఏకగ్రీవం అనుకున్నా కొన్ని చోట్ల పోటీగా నామినేషన్‌లు పడ్డాయి. వచ్చేనెల 3వ తేదీ వరకు ఉపసంహరణ గడువు ఉండటంతో అప్పటివరకు బేరసారాలు చేసి ఏకగ్రీవం చేసుకోవాలనే ప్రయత్నాలు సాగుతున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థులను తప్పించేందుకు నాయకులు బుజ్జగిస్తూనే, మరోవైపు ఏకగ్రీవాల కోసం బేరసారాలు సాగించారు. పార్టీల తరఫున అభ్యర్థులను చాలావరకు ఖరారు చేసినా.. పలు గ్రామాల్లో పంచాయతీ తెగక పోవడంతో ఒక్కో పార్టీనుంచి ఇద్దరు ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. ఉపసంహరణ నాటికి నాయకులు పార్టీనుంచి ఒకే నామినేషన్ ఉండేలా ప్రయత్నాలు చేయనున్నారు. ఇద్దరు, ముగ్గురు పోటీ ఉన్నచోట రాజీపడ్డవారికి ఎంపీటీసీ టికెట్‌లు ఇస్తామని నాయకులు బుజ్జగిస్తున్నారు. ఎమ్మెల్యేలు, మండల స్థాయి నాయకులు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో రోజంతా బిజిబిజీగా గడిపారు. తొలివిడత నామినేషన్‌లు ముగియడంతో ఆదివారం నామినేషన్ల స్క్రూట్నీ జరగనుంది. ఈనెల 3న ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు ఖరారు చేసి జాబితా విడుదల చేయనున్నారు.

సింగిల్ నామినేషన్.. ఏకగ్రీవాలకు లైన్ క్లియర్

సింగిల్ నామినేషన్‌లు పడ్డ చోట ఏకగ్రీవాలకు దాదాపుగా లైన్ క్లియర్ అయింది. ఆదివారం స్క్రూట్నీలో తిరస్కరణకు గురికాకుంటే అవి ఏకగీవమైనట్లే. అయితే వాటిని వచ్చే నెల 11నే ప్రకటించనున్నారు.

నవాబ్‌పేట మం డలం కాకర్జాల సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఏకగ్రీవం చేయాలని గ్రామస్థులు తీర్మాణించా రు. గండీడ్ మండలం అంచన్‌పల్లి గ్రామ పంచాయతీ దాదాపుగా ఏకగ్రీవం అయ్యింది. ఇక్కడ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్‌కు చెందిన చెన్నారెడ్డి ఒక్కరే నామినేషన్ వేశారు. ఆరు వార్డులకు ఆరు మంది మాత్రమే నామినేషన్‌లు వేయడంతో ఇవీ ఏకగ్రీవం కానున్నాయి.

నేటి నుంచి రెండోవిడత నామినేషన్‌లు

మొదటి విడత నామినేషన్ల స్వీకరణ పూర్తవడంతో ఆదివారం నుంచి రెండో విడత గ్రామాలలో నామినేషన్‌లు మొదలవనున్నాయి. రెండో విడతలో జిల్లాలోని ఆరు మండలాలలో ఎన్నికలు జరగనున్నాయి. చిన్నచింతకుంట, దేవరకద్ర, కౌకుంట్ల, మిడ్జిల్, హన్వాడ, కోయిలకొండ మండలాల పరిధిలోని 151 గ్రామ పంచాయతీలు, 1334 వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి.

నారాయణపేట జిల్లాలో మండలాల వారీగా వచ్చిన నామినేషన్ల వివరాలు

మండలం	గ్రా.పం.	సర్పంచ్	వార్డు
1. కోస్గి	14	77	277
2. గుండుమాల్	13	79	239
3. కొత్తపల్లి	16	89	277
4. మద్దూరు	24	125	411
మొత్తం	67	373	1204

మహబూబ్‌నగర్ జిల్లాలో మండలాల వారీగా వచ్చిన నామినేషన్ల వివరాలు

మండలం	గ్రా.పం.	సర్పంచ్	వార్డు
1. నవాబ్‌పేట	42	292	865
2. మ.రూరల్	24	184	618
3. గండీడు	27	175	462
4. మహ్మదాబాద్	22	141	371
5. రాజాపూర్	24	133	516



రేపటి నుంచే కొత్త మద్యం పాలసీ

- ఉమ్మడి పాలమూరులో 227 మద్యం దుకాణాలు
- నేటి నుంచి కొత్త దుకాణాలకు మద్యం కేటాయింపు
- ఎన్నికల వేళ నూతన వైన్స్‌కు లక్కు

6



సర్పంచ్‌లుగా ఒదిగి.. అంచెలంచెలుగా ఎదిగి..

- ఉమ్మడి జిల్లాలో అత్యున్నతమైన పదవులను అధిరోహించిన మాజీ సర్పంచ్‌లు

7

ఏళ్లుగా నిరీక్షణ




రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న మక్తల్ మండలం భూత్పూర్ గ్రామం

- జూరాల బ్యాక్ వాటర్, భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్ల ముంపువాసులకు కల్పించని పునరావాసం
- తాజాగా అనుగొండ పునరావాసం కోసం రూ.42.16 కోట్లు మంజూరు
- మంత్రుల ప్రకటనతో ఆశలు

నారాయణపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లాలో జూరాల ప్రాజెక్టుతో పాటు పలు రిజర్వాయర్ల కింద ముంపునకు గురవుతున్న ప్రజలు పునరావాసం కల్పించక పోవడంతో ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూరాల బ్యాక్ వాటర్ నుంచి ముంపును ఎదుర్కొంటున్న మక్తల్ నియోజకవర్గంలోని పునరావాస గ్రామల నిర్వాసితులు 18 ఏళ్లగా ప్రభుత్వ చేయూత కోసం ఎదురు చూస్తున్నారు. వరదలు, వర్షాకాలంలో జూరాల బ్యాక్ వాటర్ అనుగొండ, అంకెన్‌పల్లి, దాదన్‌పల్లి గ్రామాల్లో నిలుస్తోంది. ఇళ్లలోకి పాములు వస్తున్నాయని, నీటి కాలుష్యంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. జూరాల ముంపువాసులకు 2007లోనే పునరవాస గ్రామాల ఏర్పాటుకు ప్రభుత్వం జీఓ 1050 ఇచ్చింది. కానీ నేటి వరకు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు.

సేకరించని భూములు

అనుగొండకు పునరావాసం కోసం 80.12 ఎకరాలను 2015లో ప్రభుత్వం కొనుగోలు చేసింది. కానీ పునరావాస గ్రామ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయలేదు. తాజాగా మంత్రి వాకిటి శ్రీహరి 970 కుటుంబాల పునరావసం కోసం రూ.42.16 కోట్ల నిధులు మంజూరు చేయించారు. అంకెన్‌పల్లిలో 320 కుటుంబాలకు పునరవాసం కోసం 60 ఎకరాలు అవసరమని 2021లో, దాదనల్‌పల్లిలో 350 నివాసాలకు 67 ఎకరాలు అవసరమని అప్పట్లో అధికారులు గుర్తించారు. కానీ నేటి వరకు సేకరించ లేదు.



అనుగొండలో ఏరియల్ సర్వే చేస్తున్న మంత్రి ఉత్తమ్

అమలు కానీ ఎన్నికల హామీలు

రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్ మండలం భూత్పూర్‌లో నిర్మించిన రిజర్వాయర్ ముంపు నిర్వాసితులకూ పునరావాసం కల్పించ లేదు. గ్రామంలో 982 కుటుంబాలు నివాసం ఉన్నట్లు గుర్తించి, 2011లో ప్రభుత్వానికి అధికారులు నివేదికలు పంపించారు. పునరావాసం కోసం 100 ఎకరాల పట్టా భూమిని గుర్తించి, నివేదికలు పంపినా నేటి వరకు సేకరించ లేదు. నాయకులు ఓట్ల కోసం వచ్చినప్పుడు హామీలు గుప్పించి విస్మరిస్తున్నారని అంటున్నారు. సంగబండ రిజర్వయర్ కింద నేరడుగామ్ నిర్వాసిత గ్రామంలో 745 నివాసాల కోసం 150 ఎకరాలు అవసరమని అధికారులు అప్పట్లో గుర్తించి నివేదికలు పంపినా అదీ సేకరణ జరుగ లేదు.

మంత్రుల తీపి కబురు

తాజాగా అనుగొండ గ్రామానికి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వచ్చారు. నిర్వసితులకు త్వరలోనే పునరావాసం కల్పిస్తామని చెప్పడంతో వారిలో ఆశలు రేకెత్తాయి.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి



మాట్లాడుతున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. రెండో విడత ఎన్నికల నామినేషన్ల నిర్వహణలో భాగంగా స్టేజ్-1 రిటర్నింగ్ అధికారుల(ఆర్‌వోస్)కు శుక్రవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఈ నెల 30 నుంచి డిసెంబరు 2 వరకు నామినేషన్ స్వీకరణ సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతీ అధికారి సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలని ఆదేశించారు. జిల్లా ఉన్నతాధికారులు, మాస్టర్ ట్రైనర్లు ఆర్‌వోస్‌కు నామినేషన్ స్వీకరణ, పరిశీలన, పత్రాల ధ్రువీకరణ గురించి వివరించారు. డిసెంబరు 3 నామినేషన్ పత్రాల పరిశీలన, 6న ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా విడుదల ఉంటుంది.



అమరచింతలో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

ఏకగ్రీవాలకు.. రూ.20 లక్షలు ఇస్తా

- గత ప్రభుత్వం రూ.10 లక్షలు ఇస్తామని మోసం చేసింది
- పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

అమరచింత, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవమైన మునిసిపాలిటీలకు రూ.10 లక్షల ఇస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో స్వచ్ఛందంగా గ్రామస్థులే ఏకాభిప్రాయానికి వచ్చి సర్పంచులను ఏకగ్రీవం చేసుకుంటే తన నిధుల నుంచి పది రోజుల్లోనే రూ. 20 లక్షలు ఇస్తానని పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శనివారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత, ఆత్మకూరు మండలాల్లో జరిగిన కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడారు. గతంలో పాలించిన ప్రభుత్వాల మాదిరిగా తమ ప్రభుత్వం మాటలు చెప్పదని, పనిచేసి చేతల ప్రభుత్వంగా నిరూపించుకుంటుందని అన్నారు. రానున్న మూడేళ్లలో ప్రతీ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మిస్తామన్నారు. ఒక్క అమరచింత మండలంలో మొదటి విడతగా రూ.15 కోట్లతో 300 ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఎన్నికల కోడ్ అనంతరం అమరచింత సింగిల్ విండోకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. జూరాల ప్రాజెక్టు వద్ద అవుట్ చెక్ పోస్ట్ నిర్మాణానికి రూ.రెండు కోట్ల పైచిలుకు, అమరచింత పోలీస్ స్టేషన్‌కు రూ.80 లక్షలు విడుదల చేశామన్నారు. ఆత్మకూరు, గద్వాలను అనుసంధానం చేసే బ్రిడ్జి కోసం రూ.122 కోట్లు మంజూరు చేశామని, ఈ బ్రిడ్జికి డిసెంబరు 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి భూమి పూజ చేస్తారన్నారు. దాంతోపాటు 50 పడకల ఆస్పత్రికి, మినీ స్టేడియానికి భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేశం నాగరాజు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, అయూబ్ ఖాన్, మహేందర్ రెడ్డి, పరమేశ్, అరుణ్ నల్గొండ, శీను, తిరుమలేష్, విష్ణు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలి

- తెలంగాణ 'నరదిష్టి' వ్యాఖ్యలపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆగ్రహం
- హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొంటున్నావని నిలదీత



మీడియాతో మాట్లాడుతున్న అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ వారి గురించి చేసిన 'నరదిష్టి' వ్యాఖ్యలపై మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పవన్ కల్యాణ్ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జడ్చర్లలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గోదావరి ఏరియాలో కొబ్బరి చెట్లకు మొండెం లేకుండా పోవడానికి తెలంగాణ ప్రజల నరదిష్టి కారణమని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. తెలంగాణ వారివి చెడ్డ కళ్లని అనుకుంటే, హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. పవన్ కుటుంబంలోని రామ్‌చరణ్, అల్లు అర్జున్ తెలంగాణ అమ్మాయిలనే వివాహం చేసుకున్నారని గుర్తు చేశారు. "తెలంగాణ ఆస్తులు కావాలి. అమ్మాయిలు కావాలి. కానీ, మా చూపులు మాత్రం నరదిష్టి అంటావా?" అని నిలదీశారు. తెలంగాణ సెంటిమెంట్‌ను కించపరిచేలా మాట్లాడిన పవన్ కల్యాణ్ సినిమాల విషయంలో టికెట్ల ధరలు ఒక్క రూపాయి కూడా పెంచవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్లు అనిరుధ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా, తమ కుటుంబానికి ఆంధ్ర ప్రాంతంతో ఉన్న సంబంధాలను వివరిస్తూ, తామంతా ఏపీ సంక్షేమాన్ని కోరుకునే వారమని అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు.



గుండుమాల్‌లో నామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి

నామినేషన్ల ప్రక్రియ పక్కాగా సాగాలి

- నారాయణపేట జిల్లా ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి

కోస్గి రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియ పక్కాగా జరగాలని జిల్లా ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి అన్నారు. శనివారం కోస్గి ఉమ్మడి మండలంలో ఆమె పర్యటించారు. కోస్గి మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఉమ్మడి మండల పరిధిలోని బోగారం, కొమ్మూర్, గుండుమాల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ క్లస్టర్‌లను సందర్శించారు. నామినేషన్ల ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులతో చర్చించారు. నామినేషన్ల దాఖలుకు శనివారం చివరి రోజు కావడంతో ఇంతవరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని అక్కడి అధికారులకు ఆమె అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేస్తున్న అభ్యర్థులతో మాట్లాడారు. సందేహం ఉంటే అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆమె సూచించారు. అధికారి అబ్దుల్‌ఖలీల్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి

- న్యాయాధికారి బి.సాయిమనోజ్



బాలసదనంలో సిబ్బందితో మాట్లాడుతున్న సాయిమనోజ్

నారాయణపేట న్యూటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమం, బాలసదనంలలో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని ప్రిన్సిపల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయాధికారి బి.సాయిమనోజ్ చెప్పారు. వాటిని న్యాయాధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందిని అడిగి వృద్ధుల సంక్షేమానికి అవసరమైన చర్యలు, ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకోవాలన్నారు. వాటిని సంబంధిత అధికారులకు తెలుపాలన్నారు. అంతకుముందు హాజరు, ఆహార పట్టికలతో పాటు, తాగు, కూరగాయలు, ఆహార ధాన్యాలు, పరిశుభ్రత, సీసీ టీవీ ఫుటేజీ, మందులు, గదులను పరిశీలించారు. తనిఖీలో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మీపతిగౌడ్ ఉన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చికెన్ సెంటర్స్ అసోసియేషన్

నేటి చికెన్ ధరలు

ఫామ్ లైవ్	: 118.00
హోల్ సేల్	: 132.00
డ్రెస్డ్	: 203.00
స్కిన్ లెస్	: 231.00



అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి

కేసీఆరే మళ్లీ సీఎం

- దీక్షా దివస్‌లో మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్, నవంబరు 29 (ఆంధజ్యోతి): కేసీఆర్ ఆరోగ్యం బ్రహ్మాండంగా ఉంది. అందులో ఏ మాత్రం అనుమానం లేదు. సారు బక్కయ్యాడని చాలామంది అనుకుంటున్నారు. ఆయన బలంగా ఉన్నారు. అది చాలా గట్టి పిండం. కారణజన్ముడైన కేసీఆర్ పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు. మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి అవుతారని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకుని శనివారం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద మాజీమంత్రులు శ్రీనివాస్‌గౌడ్, సి.లక్ష్మారెడ్డితోపాటు బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛాలు ఉంచి, నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లికి పూలదండలు వేశారు. తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ దీక్ష వల్లనే డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రకటన వచ్చిందని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం ఏ వర్గానికి కూడా న్యాయం చేయకపోవడం వల్ల ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌వైపు చూస్తున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపరిచిన వ్యక్తులను గెలిపించుకోవాలని కోరారు. మాజీమంత్రి సి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో విభేదాలు పక్కన పెట్టి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇంతియాజ్ ఇసాక్, అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, కేసీ నర్సింహులు, గంజి ఎంకన్న, కోడ్గల్ యాదయ్య, శివరాజు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా వాలీబాల్ టోర్నీకి ఎంపికైన సంతోష్ యాదవ్



సంతోష్ యాదవ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వసంత తదితరులు

నారాయణపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పీయూలో జరిగిన ఆల్ ఇండియా అంతర్ విశ్వ విద్యాలయాల వాలీబాల్ టోర్నీలో ప్రతిభ చూపిన నారాయణపేటకు చెందిన చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి సంతోష్ యాదవ్ ఎంపికయ్యారు. జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు వచ్చే నెల డిసెంబరు 10 నుంచి 14 వరకు జేఎన్టీయూ కాకినాడలో జరుగు పోటీల్లో ఇతను పాల్గొంటాడు. ఎంపికైన సంతోష్ యాదవ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సీ వసంత స్పోర్ట్స్ ఇన్‌చార్జి భాస్కర్‌రెడ్డి, రాజ్‌కుమార్, లక్ష్మారెడ్డి, అధ్యాపకులు శ్రీనివాస్, విశ్వనాథ్, కృష్ణ, కవిరాజు, సురేష్, అశోక్ తదితరులు అభినందించారు.

బంగారు బొట్టుబిళ్లల అందజేత



బంగారు బొట్టు బిళ్లలను ఆలయ కమిటీ సభ్యులు అందజేస్తున్న దాత సత్తూరు సుందరమ్మ

తిమ్మాజిపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అప్పాజీపల్లి నరసన్నగుట్టపై వెలిసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నరసింహస్వామికి ఇరువైపులా కొలువుదీరిన ఆండాలమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లకు రూ. 50,400 విలువ గలబంగారు బొట్టు, బిళ్లలను జడ్చర్ల పట్టణానికి చెందిన సత్తూరు సుందరమ్మ శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అంతకు ముందు భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు జరిపారు. వేద పండితులు గంగాధర శర్మ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజల చేశారు. ఆలయ కమిటీ సభ్యులు చిలుక శ్రీనివాస్‌రెడ్డి, చిలుక ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థి గగన్‌చంద్రకు ఘన సన్మానం



గగన్ చంద్రను శాలువా కప్పి అభినందిస్తున్న ఎస్ఐ రాజేందర్

బల్మూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి గగన్‌చంద్ర జాతీయ స్థాయి బాల విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొని యంగ్ సైంటిస్టు అవార్డు పొందగా, అతన్ని ఘనంగా సన్మానించారు. జీవశాస్త్రం ఉపాధ్యాయుడు నేనావత్ సీతారాం ఆధ్వర్యంలో జరిగిన సాధారణ సైకిల్‌ను సౌర విద్యుత్‌తోపాటు విద్యుత్ ఉపయోగించుకుని నడిచేలా తయారు చేసిన గగన్‌చంద్ర యంగ్ సైంటిస్టు జాతీయ అవార్డుకు ఎంపికైనందుకు శనివారం అభినందించారు. గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 18నుంచి 23వరకు మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌లో జరిగిన జాతీయ స్థాయి ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో తెలంగాణ నుంచి 9 ప్రాజెక్టులు ప్రదర్శించగా వాటిల్లో జిల్లా నుంచి బల్మూరు మండలంలో చదువుతున్న సైంటిస్టు గగన్‌చంద్ర హైబ్రిడ్ త్రీ ఇన్ వన్ సైకిల్‌ను రూపొందించిన వ్యక్తిగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి తెలిపారు. అందుకు జాతీయ స్థాయిలో కాలుష్యం లేకుండా మూడు రకాలుగా ఉపయోగించే ఈ సైకిల్‌ను తయారికి కేవలం రూ.15వేలు ఖర్చు చేశారని ఆయన తెలిపారు. సోలార్‌తోపాటు చార్జీ పెడితే సైకిల్40కిలో మీటర్ల దూరం వరకు ప్రయాణం చేయవచ్చన్నారు. యువకులు, గ్రామస్థులు గగన్‌చంద్రతో పాటు ఉపాధ్యాయుడు సీతారామును స్థానిక ఎస్ఐ రాజేందర్‌తో పాటు గ్రామస్థులు ఘనంగా సన్మానించి అభినందించారు.

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు ప్రారంభం



రాష్ట్ర స్థాయి చెస్ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీవైఎస్‌వో, ఎంఈవో, నిర్వాహకులు

వనపర్తి రాజీవ్ చౌరస్తా ,నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అండర్-19 రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు శనివారం జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ప్రారంభమయ్యాయి. డీవైఎస్‌వో సుధీర్ కుమార్‌రెడ్డి, ఎంఈవో మద్దిలేటి, ఎస్సెస్సీ చీఫ్ ఎగ్జామినర్ గణేశ్ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలు ప్రారంభించారు. కాసేపు వారు చెస్ ఆడి పోటీదారులను ఉత్తేజపరిచారు. నిర్వాహకులు, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి కార్యదర్శులు వేణుగోపాల్, కోశాధికారి కృష్ణయ్య, స్టేట్ జనరల్ సెక్రటరీ బసవప్రభు మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు 50కి పైగా విద్యార్థిని విద్యార్థులు హాజరైనట్లే తెలిపారు. ఇందులో ప్రతిభ చూపిన వారు జాతీయ స్థాయి చెస్ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంప్రసాద్, అయోధ్య రాములు, సత్యనారాయణ పాల్గొన్నారు.

తనిఖీల్లో 11 లక్షల 50వేలు స్వాధీనం

● ఎస్పీ సునీత



వనపర్తి శివారులో స్వాధీనం చేసుకున్న నగదుతో రూరల్ ఎస్ఐ జలంధర్‌రెడ్డి

వనపర్తి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీల్లో రూ.11 లక్షల 50 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డబ్బుతో ప్రభావితం చేసే ఏ ప్రయత్నాన్ని సహించమని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రూ.50వేల కంటే నగదు ఎక్కువ తీసుకువెళ్తే పూర్తి ఆధారాలు చూపించాలని లేకపోతే తక్షణమే స్వాధీనం చేసుకుని ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేపటి నుంచే కొత్త మద్యం పాలసీ

- ఉమ్మడి పాలమూరులో 227 మద్యం దుకాణాలు
- నేటి నుంచి కొత్త దుకాణాలకు మద్యం కేటాయింపు
- డిపోలలో రూ.300 కోట్ల మద్యం నిల్వలు
- ఎన్నికల వేళ కొత్తదుకాణాలకు లక్కు
- సంక్రాంతి వరకు డబుల్ ధమాకా



నవాబ్‌పేట ఊరి శివారులో ఏర్పాటు చేస్తున్న నూతన మద్యం దుకాణం

మహబూబ్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నూతన మద్యం పాలసీ సోమవారం నుంచి అమలులోకి రానుంది... ఇప్పటికే కొత్త మద్యం దుకాణాలు ముస్తాబవుతున్నాయి.. దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు అడ్డాలను ఏర్పాటు చేసుకున్నారు. మద్యం కొనుగోళ్లకు రెడీ అవుతున్నారు. డిసెంబరు 1 నుంచి ప్రారంభమై రెండేళ్లపాటు కొత్తమద్యం పాలసీ అమలులో ఉండనుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 227 మద్యం దుకాణాలున్నాయి. వీటిలో సగం వరకు పాతవాళ్లే దక్కించుకోగా సగం కొత్త వ్యాపారులు చేజిక్కించుకున్నారు. కొన్ని చోట్ల పాత వారితో మాట్లాడి అవే దుకాణాలు కొనసాగిస్తుండగా కొందరు మాత్రం తమకు నచ్చిన చోట దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

కొన్ని చోట్ల అభ్యంతరాలు

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నాలుగుచోట్ల దుకాణాల అడ్డాలపై ప్రజలనుంచి తీవ్ర అభ్యంతరాలు వస్తున్నాయి. భగీరథకాలనీలో ఇప్పటికే దుకాణం ఏర్పాటు చేయవద్దని కాలనీ వాసులు ఎమ్మెల్యే, అధికారులకు ఫిర్యాదులు చేయగా, శనివారం మోతీనగర్ వద్ద మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని మైనారిటీలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేతో పాటు ఎక్సైజ్ అధికారులను కలిశారు. కాగా కొత్త వ్యాపారులకు ఆదివారం మద్యం కేటాయింపులు చేస్తున్నారు. ఒక్కో దుకాణానికి రూ.20 లక్షలు విలువ చేసే మద్యం ఇవ్వనున్నారు. మళ్లీ మూడు రోజుల తరువాత మరో రూ.20 లక్షల స్టాక్ ఇవ్వనున్నారు. పాత వాళ్లకు శనివారం వరకే స్టాక్ ఇచ్చారు.

ఉమ్మడి జిల్లాలో మద్యం దుకాణాలకు తిమ్మాజిపేట, కొత్తకోట డిపోలనుంచి మద్యం సరఫరా కానుంది. ప్రస్తుతం ఈ రెండు డిపోలలో రూ.300 కోట్ల మద్యం నిలువలు ఉన్నాయి.

ఎన్నికల బ్రాండ్లే దిగుమతి

సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లను తమవైపు తిప్పుకోవాలంటే పోటీదారులకు మద్యమే ప్రధాన అస్త్రం కానుంది. అన్ని గ్రామాల్లో పెద్దఎత్తున మద్యం పంపిణీ జరగనుంది. ఎన్నికల్లో ఎక్కువ మద్యం సేల్ అయ్యే బ్రాండ్లనే ఎక్కువగా దిగుమతి చేసుకోవాలని వ్యాపారులు భావిస్తున్నారు.

ఈనెల 17 వరకు మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల తరువాత గెలిచిన అభ్యర్థులు విందులు ఇస్తుంటారు. ఎన్నికలయ్యాక వారం పాటు దావత్‌లు నడుస్తాయి. ఆ తరువాత డిసెంబరు 31 నూతన సంవత్సరం వేడుక సందర్భంగా సేల్స్ ఎక్కువగా ఉంటాయి. జనవరిలో సంక్రాంతి వరకు మద్యం విక్రయాలు పెద్దఎత్తున జరిగే అవకాశం ఉండనుండటంతో కొత్త మద్యం వ్యాపారులకు ఇది డబుల్ ధమాకా కానుంది. తొలి నెల రోజుల్లో పెద్దఎత్తున విక్రయాలు జరగనున్నాయి.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ



సమావేశంలో మాట్లాడుతున్న విరాహత్ అలీ

మహబూబ్‌నగర్ న్యూటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఐజేయూ మూడవ మహాసభలను ఐజేయూ కన్వీనర్ విజయరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ఆయన హాజరై మాట్లాడారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇవ్వడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయలేదని విమర్శించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత రెడ్డి, ఐజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, భగవతి, రాష్ట్ర నాయకుడు మిర్యాల కర్ణయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఇన్‌చార్జి అక్బర్, జిల్లా ప్రింట్ మీడియా జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ఉడిపి పలిమారు పీఠాధిపతులు



పీఠాధిపతులకు పూర్ణకుంభ స్వాగతం పలుకుతున్న ఆలయ అధికారులు

మల్దకల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో జరుగుతున్న స్వయంభూవు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో శనివారం హృషికేశ్‌లోని ఉడిపి పలిమారు పీఠాధిపతి విద్యాధీశ తీర్థ స్వామితో పాటు శ్రీవిద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదులు హాజరయ్యారు. వీరికి ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డితో పాటు ఆలయ అధికారులు బ్రాహ్మణ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయాన్ని దర్శించుకున్న ఆయన మూలరాముల పూజలు నిర్వహించి దశవిధ హారతులు అందజేశారు. అంతకు ముందు ఆయన శిష్యులతో కలిసి పట్వారి ప్రహ్లాదరావు, పద్మావతి దంపతులు తమ స్వంత స్థలంలో నిర్మించిన వేదపాఠశాలను సందర్శించారు. వేదపాఠశాలలో రామ, లక్ష్మణ, సీత, ఆంజనేయ స్వామి విగ్రహాలను దాతలు సమకూర్చగా పవిత్రమైన వేదపాఠశాల భవనాన్ని పీఠాధిపతులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానిక దేవాలయ వేదపండితులు రమేశాచార్యులు ఆధ్వర్యంలో దాతలతో నిధులు సేకరించి నిర్మిస్తున్న దేవాలయ ప్రహరీ నిర్మాణానికి, పశ్చిమ శిలాద్వారాలను పీఠాధిపతులు ప్రారంభించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు ప్రహ్లాదరావు, అరవిందరావు స్వగృహంలో పూజలు నిర్వహించిన స్వామీజీ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పీఠాధిపతులను దర్శించుకున్న ఎమ్మెల్యే...

మల్దకల్ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఉడిపి పలిమారు పీఠాధిపతులను శనివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్‌రెడ్డి దర్శించుకుని వారి ఆశీస్సులు పొందారు. ఆయన వెంట ధీరేంద్రదాసులు, సత్యచంద్రారెడ్డి, మధుసూదనాచార్యులు, రవి ఆచార్యులు, చంద్రశేఖర్‌రావు, వెంకోబరావు, ముకుందరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మద్దిమడుగు అంజన్న బ్రహ్మోత్సవాలు



మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయం

పదర, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమై డిసెంబరు 4 వరకు జరుపుతున్నట్లు ఆలయ ఈవో రంగాచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మరియు వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.

బ్రహ్మోత్సవ కార్యక్రమాలు..

ఆదివారం విఘ్నేశ్వర పూజ, ధ్వజారోహణం, సోమవారం వాస్తుపూజ, బలిహరణ, మంత్ర పుష్పం మంగళవారం పార్వతీ పరమేశ్వర కల్యాణం, బుధవారం హన్మత్ గాయత్రీ వ్రతం, రాత్రి సీతారామ కల్యాణం, గురువారం 108 కలశాలచే కృష్ణాజలంతో మహాకుంబాభిషేకం, మనుమాన్ యజ్ఞం, పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయి.

మిట్టదొడ్డిలో అధికారుల విచారణ

● రూ.90 లక్షలకు సర్పంచ్ ఏకగ్రీవంపై ఆరా

గట్టు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని మిట్టదొడ్డి గ్రామ సర్పంచ్ స్థానానికి వేలం నిర్వహించి రూ. 90 లక్షలతో ఏకగ్రీవం చేశారన్న విషయం సోషల్ మిడియాలో వైరల్ అయింది. దీంతో అధికారులు శనివారం మిట్టదొడ్డి గ్రామాన్ని సందర్శించారు. తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో చెన్నయ్య, ఎస్ఐ కేటీ మల్లేష్ గ్రామంలోని ప్రజలతో ఆరా తీశారు. ఎవరైనా డబ్బులు ఇస్తామని చెప్పారా? సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేయకుండా ఎవరైనా భయపెడుతున్నారా అంటూ పలు విషయాలను అధికారులు గ్రామస్థుల ద్వారా ఆరా తీశారు. ఎవరైనా సర్పంచ్ పదవి కోసం ప్రలోభాలకు గురిచేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. నిన్నటి వరకు మిట్టదొడ్డి గ్రామం ఏకగ్రీవం అవుతుందనుకున్న తరుణంలో శనివారం ఏడుగురు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఈ గ్రామానికి ఎన్నికలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.



మిట్టదొడ్డిలో గ్రామస్థులతో విచారణ చేస్తున్న అధికారులు

బిడ్డకు జన్మనిచ్చిన బాలిక

- న్యాయం కావాలని తల్లిదండ్రుల వేడుకోలు
- వనపర్తి మండలంలోని ఓ గ్రామంలో ఘటన

వనపర్తి రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వనపర్తి మండల పరిధిలోని ఓ గ్రామంలో బాలిక ఆడపిల్లకు జన్మనివ్వగా, ఆమె తల్లిదండ్రులు న్యాయం కావాలని శనివారం ఎస్పీ సునీత రెడ్డిని ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే.. వనపర్తి జిల్లా పరిధిలో ఓ గ్రామానికి చెందిన బాలిక అదే గ్రామానికి చెందిన బాలుడితో ప్రేమ వ్యవహారం కొనసాగింది. బాలుడు ఆమెపై అత్యాచారం చేయడంతో బాలిక గర్భవతి అయి ఈనెల 14న ఆడబిడ్డకు జన్మనిచ్చింది. బాలిక తల్లిదండ్రులు ఆ గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడినా ఫలితం లేకుండాపోయింది.

దీంతో వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో రెండు నెలల క్రితం ఫిర్యాదు చేయగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇప్పటి వరకు తమకు న్యాయం జరగలేదని న్యాయం చేయాలని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాగులోపడి 35 గొర్రెల మృతి



మృతి చెందిన గొర్రెలు

మానవపాడు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మానవపాడు మండల పరిధిలోని బోరవెల్లి శివారులోని వాగులో పడి 35 గొర్రెలు పడి మృతి చెందాయి. ఈ విషయంపై గొర్రెల కాపరులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోపాల్‌పేట మండలానికి చెందిన నరసింహ, నాగరాజు, నాగేష్ గొర్రెల కాపరులు మేత కోసం బోరవెల్లి గ్రామానికి ఇచ్చారు. శనివారం గొర్రెలు మేపుతూ సాగునీటి కాలువను 1800 గొర్రెలు దాటేక్రమంలో 35 గొర్రెలు మృతి చెందాయి. బతుకుదేరువుకోసం వచ్చి గొర్రెలను పొగుట్టుకున్నామని కాపరులు కన్నీరుమున్నీరయ్యారు.

వృద్ధుడి ఆత్మహత్య

వెల్దండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పురుగులమందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొమ్మగోని హన్మయ్యగౌడ్ (70) అనే వృద్ధుడు నాలుగురోజుల క్రితం ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారకస్థితికి చేరుకున్నాడు. విషయాన్ని గమనించిన కుటుంబీకులు చికిత్సనిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌కు తరలించగా శనివారం ఉదయం చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

విషం తాగి మహిళ..

జడ్చర్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని చెర్లపల్లి గ్రామానికి చెందిన బండారిశోభ (43) శనివారం విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిందని జడ్చర్ల సీఐ కమలాకర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు... చర్లపల్లి గ్రామానికి చెందిన బండారిశోభకు ఇటీవల ఆరోగ్యం బాగాలేదని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడేదని శోభ కుమారుడు బండారిచెన్నయ్య ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఉదయం తన భార్య నిఖితతో కలిసి జడ్చర్లలోని ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చి, తిరిగి ఇంటికి వెళ్లేసరికి తల్లి శోభ వాంతులు చేసుకుందని, వాసన రావడంతో అనుమానం వచ్చి జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందిందని తెలిపారు. మృతదేహం జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించి, కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ కమలాకర్ తెలిపారు.

ఇంట్లో చోరీకి యత్నం

గద్వాల క్రైం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి దొంగతనానికి యత్నించగా, దొంగలను చూసి కేకలు వేయడంతో పరారయ్యారు. ఈ సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐడీఎస్ఎంటీ కాలనీలో ఉంటున్న ఆర్టీసీ కండక్టర్ శ్రీనివాసరెడ్డి ఇంట్లో చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించి కాలనీవాసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఐడీఎస్ఎంటీ కాలనీలో నివాసం ఉంటున్న కండక్టర్ శ్రీనివాసరెడ్డి ఇంట్లో అర్ధరాత్రి కొందరు వ్యక్తులు తలుపులు విరగ్గొట్టేందుకు ప్రయత్నించారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో వారు పరారయ్యారు. ఈ విషయంపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. అలాగే గత వారం రోజుల క్రితం ఇదే కాలనీలో శ్రీనివాసరెడ్డి ఇంటి సమీపంలో ఉన్న మధుశెట్టి ఇంటిలో కూడా ఇలాగే దొంగతన యత్నంచేసేందుకు ప్రయత్నించినట్లు వారు తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత

గుండుమాల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా మద్యం అమ్ముతున్న ఓ మహిళపై కేసు నమోదు చేసిన సంఘటన నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్ఐ బాలరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భక్తిమల్ల గ్రామానికి చెందిన రవళి అనే మహిళ ఓ కిరాణం షాపులో పది బీర్లు, ఆరున్నర లీటర్ల మద్యం అమ్ముతున్నట్లు సమాచారం వచ్చింది. షాపు తనిఖీ నిర్వహించగా మద్యం దొరకడంతో ఆ మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు. మద్యం విలువ రూ. 1625 ఉంటుందని తెలిపారు.

పొలంబాట కోసం ఇరువురి ఘర్షణ

- రెండు వర్గాలకు తీవ్ర గాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బాట పంచాయతీపై తోటచేనుస్వామి, తోటచేను శ్రీనివాసులు ఇరు కుటుంబ సభ్యులు ఘర్షణ పడ్డారు. ఈ సంఘటన నాగర్‌కర్నూల్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన తోటచేను స్వామి, తోటచేను శ్రీనివాసులు సొంత పాలివారు. వీరి పొలంలోకి వెళ్లడానికి బాట పంచాయితీ చోటు చేసుకుంది. ఈ సంఘటనలో శ్రీనివాసులు కుటుంబ సభ్యులు స్వామి కుటుంబ సభ్యులపై దాడి చేశారు. ఇరు కుటుంబ సభ్యులకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఇరువురు ఫిర్యాదు మేరకు శ్రీనివాసులు కుటుంబంలోని ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం- కేసు నమోదు




గడేలి పర్వతాలు (ఫైల్)

అచ్చంపేట రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అనంతవరం గ్రామానికి చెందిన గడేది పర్వతాలు(37) అనే వ్యక్తి అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం... గడేది పర్వతాలు ఈనెల 28న ఉదయం 10 గంటలకు పర్వతాలు తన స్నేహితుడు శంకర్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ విజయవాడలో ఉన్నట్లు తెలిపిన వారు తెలిపారు. తర్వాత కాలంలో ఆ ఫోన్ స్విచ్చాఫ్ రావడంతో పర్వతాలు అదృశ్యంపై తమ్ముడు గడేలి లింగమయ్య ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్వతాలుకు భార్య పావనతితో పాటు ముగ్గురు కుమారులు ఉన్నారు.

కోస్గిలో మహిళ...

కోస్గి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో వివాహిత అదృశ్యమైంది. శనివారం ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపిన కథనం మేరకు.. పట్టణానికి చెందిన భాగ్యలక్ష్మి పట్టణంలోని కోడెల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. శుక్రవారం ఎప్పటిలాగే పాఠశాలకు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులవద్ద వాకబుచేసినా ఫలితం లేకపోవడంతో భర్త బాణుప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పల్లెల్లో పంచాయతీ ఎన్నికల వేడి

నేటి నుంచి రెండో విడత నామినేషన్ల స్వీకరణ

» పేట సెగ్మెంట్‌లో నాలుగు మండలాల్లో 35 క్లస్టర్లలో నామినేషన్ల స్వీకరణ

నారాయణపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి):జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల వేడి రాజుకుంది. పంచాయతీ ఎన్నికలు పార్టీలకు అతీతంగా కొనసాగుతున్న ప్రధాన పార్టీలు తామ మద్దతు తెలిపే అభ్యర్థులను గెలిపించాలా నే లక్ష్యంతో ముఖ్య నాయకులు పావులు కదుపుతున్నారు. దాంతో ఈ ఎన్నికలను పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకు న్నాయి. ఎలాగైనా సరే తమ తమ పార్టీ మద్దతుదారు లను గెలి పించుకోవాలనే లక్ష్యంతో గెలుపు గుర్రాలను బరి లోకి దింపనున్నారు. జిల్లాలో జిల్లాలోని 13 మండలాల్లో 272 గ్రామ పంచాయతీలు 2466 వార్డు స్థానాలు ఉండగా 3,96,541 మంది ఓటర్లు ఉన్నారు.

ఇందులో పురుషులు 1,94,124 మంది ఓటర్లు, మహిళ లు 2,02,410 మంది ఓటర్లు ఉన్నారు. ఇతరులు ఏడుగురు ఉన్నారు. తొలి విడతలో డిసెంబర్ 11న జిల్లాలోని కొడంగ ల్ నియోజకవర్గంలోకి వచ్చే మండలాలు నాలుగు కోస్గి, మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి మండలాల్లోని 67 గ్రామ పంచాయతీలు, 572 వార్డు మెంబర్ల స్థానాలకు ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం శనివారంతో ముగిసింది. రెండోవిడత డిసెంబరు 14న నారాయణపేట నియోజకవ ర్గంలోని నాలుగు మండలాలు నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల్లోని 95 గ్రామపంచాయతీలు, 900 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనుండడంతో ఆ యా స్థానాల నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమై మంగళవారంతో ముగియనున్నది.

నామినేషన్ల స్వీకరణ కోసం 35 క్లస్టర్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మూడో విడత డిసెంబరు 17న మక్తల్ నియో జకవర్గంలోని ఐదు మండలాలు మక్తల్, ఊట్కూర్, నర్వ, మాగనూర్, కృష్ణ మండలాల్లోని 110 గ్రామపంచాయతీలు, 994 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబ ర్ 3వ తేదీ నుంచి మూడో విడత నామినేషన్ల పర్వం ప్రా రంభం కానుంది.

సర్పంచ్‌లుగా ఒదిగి..
అంచెలంచెలుగా ఎదిగి..

» ఉమ్మడి జిల్లాలో అత్యున్నతమైన పదవులను అధిరోహించిన మాజీ సర్పంచ్‌లు


కూచకుళ్ల దామోదర్‌రెడ్డి


వంగ మోహన్‌గౌడ్


కటికనేని మధుసూదన్‌రావు

నాగర్‌కర్నూల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామ సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రా రంభించిన అనేక మంది నాయకులు దాదా పు నాలుగు దశాబ్దాలు అవుతున్నా జనంపై చెరగని ముద్ర వేసుకున్నారు.

క్రియాశీలక రాజకీయాల్లో కొందరు ఇప్పటికీ కొనసాగుతున్నారు. సర్పంచ్‌గా జన జీవితంలో మ మేకమైన వారికే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ మంత్రులుగా ఓటర్లు పట్టం కట్టడం గమనార్హం. జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి నియో జకవర్గాల్లో కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, దివంగతులైన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కటికనేని మధుసూదన్‌రా వులు ఒకప్పుడు వారి సొంత గ్రామాల్లో సర్పంచ్‌లు గా వ్యవహా రించిన వారే. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రస్తుత మంత్రిగా కొనసాగుతున్న వాకిటి శ్రీహరి కూడా రా జకీయ జీవితం ప్రారంభమైన తొలినాళ్లలో సర్పంచ్ గా బాధ్యతలు నిర్వర్తించడం విశేషం.

1981లో తూడుకుర్తి నుంచి రాజకీయ ప్రస్థానం

రెండుసార్లుగా ఎమ్మెల్సీగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించిన కూచకుళ్ల దామోదర్‌రె డ్డి తన స్వగ్రామంలో సర్పంచ్‌గా రాజకీయ జీవి తా న్ని ప్రారంభించారు. 1981 నుంచి రెండుసార్లు గ్రా మ సర్పంచ్‌గా ఎన్నికైన ఆయన పంచాయతీ స మితి వైస్ చైర్మన్‌గా, మండల పరిషత్ అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 2006లో ఉమ్మడి ఉ మహబూబ్‌నగర్ జిల్లాకు జడ్పీ చైర్మన్‌గా పని చేసే అవకాశం ఆయనకు దక్కింది.

1989లో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వంగ మోహన్‌గౌడ్ కూడా స్థానిక మేజర్ గ్రా మపంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూనే శాసనసభ ఎన్నికల బరిలో నిలిచి విజయం సాధిం చారు. కొల్లాపూర్ మండలం నార్లాపూర్ సర్పంచ్‌గా వ్యవహరించిన కటికనేని మధుసూదన్‌రావు 1994 లో టీడీపీ అభ్యర్థిగా కొల్లాపూర్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

కానాయపల్లి సర్పంచ్‌గా..



వనపర్తి నియోజ కవర్గం కానాయపల్లి సర్పంచ్‌గా రాజకీ య జీవితాన్ని ప్రా రంభించిన రావుల చంద్రశేఖర్‌రెడ్డి తె లుగుదేశం పార్టీ అ ధికారంలో ఉన్నప్పు డు కీలకమైన పదవులను సమర్థవంతంగా ని ర్వర్తించారు. 1981లో కానాయపల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన 1987లో తెలుగు దేశం ప్రభుత్వంలో హౌసింగ్‌బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, 1989వరకు కొనసాగారు. 1994లో వనపర్తి ఎమ్మెల్యేగా ఎన్నికై, ప్రభుత్వ చీఫ్ విప్‌గా పని చేశారు. 2002 నుంచి 2008 వరకు టీడీపీ తరఫున పార్లమెంట్‌లో రాజ్యసభ కు ప్రాతినిధ్యం వహించారు. 2009లో వనపర్తి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన 2014 వరకు శాసన సభ్యుడిగా కొనసాగారు.

ఆవంచ సర్పంచ్‌గా లక్ష్మారెడ్డి రాజకీయ ప్రస్థానం



బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పని చేసిన సి.ల క్ష్మారెడ్డి రాజకీయ జీవితం కూడా సర్పంచ్‌గానే మొద లైంది. తిమ్మాజిపేట మండ లం ఆవంచ గ్రామానికి చెం దిన లక్ష్మారెడ్డి 1988 నుంచి 1993వరకు గ్రామ స ర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2004 నుంచి 2014వరకు జడ్చర్ల ఎమ్మెల్యేగా కొనసాగిన ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల్లో విద్యుత్, వైద్యారోగ్య శాఖ మంత్రిగా పదవులు నిర్వర్తించారు.

కల్వకుర్తిపై కిష్టారెడ్డి చెరగని ముద్ర



కల్వకుర్తి సర్పం చ్‌గా మండల అధ్య క్షుడిగా ఎడ్మ కిష్టారె డ్డి ఈ ప్రాంత ప్రజ లపై చెరగని ము ద్ర వేశారు. ఒకసా రి ఇండిపెండెంట్ గా మరోసారి కూడా ఆయనకు కల్వకుర్తి ప్రజలు పట్టం కట్టారు. రెండు దఫాలుగా ఎ మ్మెల్యేగా గెలుపొందిన ఆయన వ్యవసాయ రంగంలో కరెంటు కోతలకు వ్యతిరేకంగా ని రాహార దీక్ష చేపట్టి అన్నదాతలకు మరింత చేరువయ్యారు.

మంత్రి వాకిటి శ్రీహరి కూడా..



ప్రస్తుతం పశుసంవ ర్ధక శాఖ మంత్రిగా వనరుల రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్య తలు నిర్వర్తిస్తున్న వాకిటి శ్రీహరి నేపథ్యం కూడా గ్రా మ సర్పంచ్ నుంచే మొదలు కావడం విశేషం. 2001లో మక్తల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ నుంచి గెలుపొందిన ఆయన 2009లో జడ్పీటీసీగా గె లుపొంది విజయం సాధించారు. 2023లో మొదటిసా రిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం లో క్రీడలు, పాడి పరిశ్రమ, మత్స్యశాఖ మంత్రిత్వ శాఖ దక్కింది.

గుర్తెట్టుకో...
స్థానిక ఎన్నికల గుర్తులు ఇవే

» సర్పంచ్ అభ్యర్థులకు 30, వార్డు సభ్యులకు 20 రకాల సింబల్స్

» బ్యాలెట్‌లో నోటాకు చోటు


సర్పంచ్‌లకు కేటాయించిన గుర్తులు

వనపర్తి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పా ర్టీ రహితంగా జరిగే పంచాయతీ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గు ర్తులను కేటాయించిం ది. అధికారులు నమూ నా బ్యాలెట్‌తో పాటు గుర్తులను ఇప్పటికే వె ల్లడించారు. ఈ మేరకు పుస్తకాలు కూడా పం పిణీ చేశారు. సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థు లకు 30, వార్డు సభ్య లుగా పోటీ చేసే వారికి 20 గుర్తులు కేటాయించారు. అయితే ఈసారి బ్యాలెట్ పేపర్‌లో చివరి గుర్తుగా నోటా (పైవేవికావు) అనే సింబల్‌ను ఏర్పాటు చేయనున్నారు.

సర్పంచ్ స్థానం గుర్తులు:

ఉంగరం, కత్తెర, బ్యాటు, ఫుట్‌బాల్, లేడీపర్స్, టీవీ రి మోట్, టూత్‌పేస్టు, చెత్త బుట్ట, స్పానర్, నల్లబోర్డు, బెండ కాయ, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్, హ్యాండిల్, టీ జ ల్లెడ, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, తెరచాప, పడవ, బిస్కెట్, రేణువు, గొలుసు, చెప్పులు, గా లిబుడగ, స్టాంప్స్

వార్డు స్థానం గుర్తులు

గౌన్, గ్యాస్ పొయ్యి, స్టోస్‌గ్యాస్, సిలిండర్, బీరువా, ఈ ల, కుండ, డిష్ యాంటీనా, గరుడ, ముకుడు, ఐస్‌క్రీమ్, గాజు గ్లాస్, పోస్టు డబ్బా, కవరు, హాకీ కర్ర బంతి, నెక్ట, క టింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్ స్తంభం, కేటిల్.

జనరలా.. బీసీ జనరలా..

» ఆర్డీవో జాబితాలో జనరల్..

» పంచాయతీ నోటీసు బోర్డులో బీసీ జనరల్!

» అవాక్కైన ఆశావహులు.. సెక్రటరీపై ఆగ్రహం


చెన్నిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం

మానవపాడు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మానవపా డు మండలం చిన్నపాడులో ఈ నెల 23న ఆర్డీవో అధ్యక్షత న సర్పంచు అభ్యర్థుల రిజర్వేషన్ల జాబితా విడుదల చేశారు. ఈ జాబితాలో మండల పరిధిలోని చెన్నిపా డు గ్రామం జనరల్ స్థానంగా ఖరారు చేశారు. కానీ అందు కు భిన్నంగా జాబితా విడుదలైన 5 రోజులకు పంచాయతీ బోర్డుపై బీసీ జనరల్ అని ఉన్న జాబితా శుక్రవారం ప్రత్య క్షమైంది. ఇది చూసిన ప్రజలు అవాక్కయ్యారు. ఇదేంటి మొన్న ఆర్డీవో జాబితాలో జనరల్ అని ఇప్పుడేంటి బీసీ జనరల్ అని గ్రామ సెక్ర టరీ సుధారాణికి ఫోన్ చేసి అడిగారు. బీసీ జనరల్ అభ్య ర్థులే నామినేషన్ వేయాలని చెప్పడం గమనార్హం. అలాంటి ప్పుడు వెలుగులోకి వచ్చిన ఈ తప్పిదంపై గ్రామస్థులు తీవ్ర ఆ గ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ వద్ద కు వెళ్లి సెక్రటరీని నిలదీశారు. పై అధికారులు జాబితాను పక్కనపెట్టి సొంత జాబితాను ప్రకటించడం వెనుక కారణా లేంటో చెప్పాలని నిలదీశారు. ఈ విషయమై సదరు సెక్ర టరీ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. ఎంపీడీవో పంపిన జా బితానే అతికించానని, ఇందులో తన తప్పేమీ లేదని చెప్పు కొచ్చారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అతికించిన జా బితాను తొలగించినట్లు తెలిపారు. ఆదేవిధంగా, ఈ విష యంపై ఎంపీడీవో రాఘవ మాట్లాడుతూ.. గతంలో విడుద లైన జాబితాను గ్రామపంచాయతీ నోటీసుబోర్డుపై అంటిం చడం తమకు తెలిసింది. వెంటనే గ్రామాధికారిణి నూతన జాబితాను అంటించాలని ఆదేశించినట్లు తెలిపారు.

ఒప్పందాలతో ఏకగ్రీవాలు

» ఉమ్మడి జిల్లాలో 'స్థానికం' సందడి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏకగ్రీవాల జోరు కొనసాగింది. పలుచోట్ల గ్రామస్థులు గ్రామాభివృద్ధి కోసం ఒప్పందాలతో ఏకగ్రీవం చేసుకునేందుకు తీర్మానాలు చేసుకోవడం గమనార్హం. మొత్తంగా 17 మంది సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అందులో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏడుగురు, మహబూబ్‌నగర్ జిల్లాలో ఇద్దరు, నారాయణపేట జిల్లాలో ఏడుగురు, వనపర్తి జిల్లాలో ఒకరు చొప్పున సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. వీటి పరిధిలోని పలు వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి

వెల్దండ/ ఊర్కొండ/ పెద్దకొత్తపల్లి/ నవాబ్‌పే ట/ కొత్తపల్లి/ గండీడ్/వంగూరు/తెలకపల్లి, న వంబరు 29 (ఆంధ్రజ్యోతి): వెల్దండ మండలం లో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అ య్యాయి. జనరల్ మహిళకు బండోనిపల్లి, ఎస్టీ జనరల్‌కు కేస్లీతండాను కేటాయించారు. ఆదేవి ధంగా ఆయా పంచాయతీలలో వార్డుసభ్యులు సైతం ఏకగ్రీవం అయ్యారు. బండోనిపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎనుముల సంగీత ఏకగ్రీవంగా ఎ న్నికయ్యారు. ఆదేవిధంగా గ్రామంలోని 8 వా ర్డులలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎ స్టీ జనరల్‌కు కేటాయించిన కేస్లీతండాకు సర్పం చ్‌గా మెగావత్ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. 8 వార్డులలో సభ్యులు ఏకగ్రీవంగా ఎ న్నికయ్యారు.


బండోనిపల్లి సర్పంచ్ ఎనుముల సంగీత


కేస్లీతండా సర్పంచ్ మెగావత్ శ్రీనివాసులు

గ్రామ సర్పంచు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స ర్పంచ్ స్థానాన్ని ఎస్టీ జనరల్‌గా కేటాయించారు. దాంతో గ్రామస్థులు, తండా ప్రజలు జర్పులావత్ రమేష్‌నాయక్‌ను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేసి నామినేషన్ దాఖలు చేశారు. ఆదేవిధంగా ఎని మిది వార్డు సభ్యులకు గాను 4 వార్డు సభ్యులు ఏక గ్రీవమయ్యారు.

● ఊర్కొండ మండలంలోని గుండ్లగుంటపల్లి

● పెద్దకొత్తపల్లి మం డలం నారాయణపల్లి గ్రా మ పంచాయతీ సర్పంచ స్థానం ఏకగ్రీవంగా ఎంపి కైంది. సర్పంచ్‌తో పాటు 8 వార్డులను ఏకగ్రీవంగా గ్రామ ప్రజలు శనివారం ఎంపిక చేసుకొని తీర్మా నించుకున్నారు. ప్రస్తుతం సర్పంచ్ స్థానం బీసీ జన రల్ రిజర్వ్ కాగా, సర్పం చ్‌గా గ్రామానికి చెందిన పాకనాటి బారివాములు యాదవ్‌ను ఎన్నుకున్నారు.


నారాయణపల్లిలో ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైన బారివాములు యాదవ్

● మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని అంచన్‌పల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం అయింది. బచ్చన్నగారి చెన్నారెడ్డి ఒక్కరే నామినేషన్ వేశా రు. దీంతో గ్రామసర్పంచ్ ఏకగ్రీవం అయ్యింది. ఆ రు వార్డుల సభ్యులు కూడా ఏకగ్రీవం అయ్యారు.


గండీడ్ మండలం అంచన్‌పల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవం అయిన చెన్నారెడ్డి

● మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని కాకర్ల గ్రామం ఏకగ్రీవమైంది. సర్పంచ్ మాడమోని రాజుతో పాటు ఆరు వార్డులకు సభ్యులు ఒక్కొక్క నామినేషన్ దాఖలు చేశారు. దీంతో వీరి ఎన్నిక లాంఛనమే మిగిలింది.

● నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం నందిగామ గ్రామంలో సర్పంచ్‌గా శారద ఏకగ్రీవంగా గ్రామస్థులు, నాయకులు ఎన్నుకున్నారు. ఈ స్థానం ఎస్సీ మహిళకు కేటాయించారు.

● వంగూరు మండలంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రా మం కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఏకగ్రీవమైంది. మల్లెపా కుల వెంకటయ్య ఒక్కరే నామినేషన్ వేశారు.

● తెలకపల్లి మండలంలోని తాళ్లపల్లి సర్పంచును ఏకగ్రీవం చేశారు. అలాగే, గట్టురావిపాకుల గ్రామ సర్పంచ్ కూడా ఏక గ్రీవమైంది.

కానాయపల్లిలో ఏకగ్రీవానికి తీర్మానం

కోయిలకొండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కోయిలకొండ మండలంలోని కానాయపల్లి గ్రామంలో సర్పంచ్, వార్డుల ఏకగ్రీవం ఎన్నుకునేందుకు గ్రామస్థులు శనివారం తీర్మానం చేశారు. సర్పంచ్‌గా గ్రామానికి చెందిన సురేశ్‌రెడ్డిని ఎంపిక కోసం ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో పాటు గ్రామంలో 8 వార్డు సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఉపసర్పంచ్‌గా కావలి రాజవ్వ ను చేయడానికి తీర్మానించారు. కాగా, కానాయపల్లి సర్పంచ్ ఏకగ్రీవం కోసం ఒప్పంద తమ సొంత భూమి 750 గజాలు గ్రామానికి అందించేందుకు బాండ్ పేపర్‌పై ఒప్పుకొన్నట్లు సమాచారం.

● నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో నాలుగు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. వాటిలో అప్పిరెడ్డిపల్లి గ్రామ పం చాయతీలో మల్లేశ్వరీ, పెదిరిపాడ్‌లో అనసూయ, పర్సాపూర్‌లో అంజి లమ్మ, దామ్మాతండాలో అనితానాయక్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. ఆయా గ్రామపంచాయతీల్లో ఒక్కొక్కటే మాత్రమే సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు అయ్యాయి.

దీంతో ఏకగ్రీవానికి అవకాశం ఏర్పడింది. అలాగే, గుండుమాల్ మండలం అప్పాయపల్లి తండా, పెద్దతం డాలో సర్పంచ్ స్థానాలు ఏక గ్రీవమయ్యాయి. అప్పాయపల్లి తండాలో రాజేందర్‌నాయక్, పెద్దతం డాలో శ్రీకృష్ణనాయక్‌లు ఏకగ్రీవమయ్యారు.

● వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని శంకరంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా గ్రామస్థులు ఎన్నుకున్నారు. రిటైర్డు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు ఇండిపెండెంట్ సర్పంచిగా, శ్రావణ్‌కుమార్‌ను ఉపసర్పంచిగా ఎన్నుకున్నారు.

గోకారం రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించాలి


అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న భూ నిర్వాసితులు

చారకొండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): డిండి - నార్లాపూర్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చా రకొండ మండలంలోని గోకారం వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి ఎర్రవల్లి, ఎర్రవల్లితండాను ముంపునకు గురికాకుండా చూడాల ని, లేకపోతే సర్పంచ్ ఎన్నికలను మూకుమ్మడిగా బహిష్కరిస్తామని భూ నిర్వాసితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఎ ర్రవల్లి, ఎర్రవల్లి తండాను ముంపునకు గురి కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశా రు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు భూ నిర్వాసితులతో చర్చించి ఆర్ అండ్ ఆర్ ప్రాథమిక నోటిఫికేషన్ రద్దు చేసిన తరువా తే సర్పంచు ఎన్నికలకు వెళ్తామని భూ నిర్వ సితులు తెల్చి చెప్పారు. విషయం తెలుసుకు న్న తహసీల్దార్ ఉమ, ఎంపీడీవో శంకర్‌నా యక్, ఎస్ఐ వీరబాబు శనివారం ఎర్రవల్లి గ్రామాన్ని సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో భూనిర్వాసితు లతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ నిర్వాసితుల సమస్యలపై జిల్లా అధికారులకు నివేదిక పంపిస్తామని సర్పంచు ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎర్రవల్లి, ఎర్రవల్లితం డా గ్రామస్థులు సహకరించాలని వారు కోరా రు. ఆదేవిధంగా భూ నిర్వాసితులు తమ గ్రా మాలు ముంపుకు గురికాకుండా చూడాలని లేదంటే సర్పంచు ఎన్నికలు బహిష్కరించా లని కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జనార్దన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుజాత, భూ నిర్వాసితులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్‌ల నియామకం

హైదరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలోని జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జిలను నియమించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ రంజిత్ మోహన్, వనపర్తి బొక్కా బాల్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ కేవీఎల్ఎన్ రెడ్డి(రాజు), జోగులాంబ గద్వాల బాపురెడ్డి, నారాయణపేట బండా కార్తీక్‌రెడ్డి ఉన్నారు.

ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాట్లు

» ముమ్మరంగా హెలిప్యాడ్ పనులు

అమరచింత, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి సోమ వారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆత్మకూరు పట్టణానికి వస్తున్న సందర్భంగా అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు జాతర మైదానంలో ముఖ్యమంత్రి హెలిప్యాడ్ దిగడానికి ఇప్ప టికే అధికారులు సిద్ధం చేస్తున్నారు. అక్కడే మినీ స్టేడి యానికి శంకుస్థాపన చేసి అక్కడి నుంచి గ్రామం వైపు పట్టణ శివారులో 122 కోట్ల వ్యయంతో కృష్ణానదిపై నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణానికి , 50 పడకల ఆసుపత్రి 15 కోట్లతో ఆత్మకూరు మునిసిపాలిటీ అభివృద్ధి పను లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఇందు కు గాను ఇప్పటికే రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా యంత్రాంగం పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి పర్యటన సంబంధించిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలి స్తున్నారు.

ఆత్మకూరు అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనం తరం ఇక్కడి నుంచి ముఖ్యమంత్రి నేరుగా మక్తల్‌లో జరిగే బహిరంగ సభకు వెళ్తారని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

» రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి


మేడిపూర్ పంచాయతీ వద్ద నామినేషన్ల స్వీకరణను పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి

తాడూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లపర్వం కొనసాగుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి లో ఉండే సిబ్బంది ప్రతీనిత్యం అప్ర మత్తంగా ఉండి ప్రశాంతమైన వాతావ రణంలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు రాజ్యల క్ష్మి అన్నారు. శనివారం మండల కేం ద్రంతో పాటు మండలంలోని మేడిపూ ర్ గ్రామ పంచాయతీలో అభ్యర్థుల నుంచి వచ్చే నామినేషన్ల పత్రాల స్వీకరణకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ శనివా రంతో మొదటి విడత నామినేషన్ల గడువు ముగిసింది, అది వారం వచ్చిన నామినేషన్లను ఎన్నికల సిబ్బంది క్షు ణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు రెండవ విడతకు సంబంధించి ఆదివారం నుంచి నామి నేషన్ల స్వీక రణ జరుగుతున్న సందర్భంగా ఆ గ్రామాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్య క్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, టీటీటీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో ప్రశాంత్, క్లస్టర్ రిటర్నింగ్ అధికారులు, పంచాయ తీ కార్యదర్శులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

కోయిలకొండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 44 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, 380 వార్డు సభ్యుల ఎన్నిక కోసం ఆదివారం నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు నామినేషన్ల స్వీకారానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో ధనుంజయగౌడ్ తెలిపారు. మండలంలో 11 క్లస్టర్ల ద్వారా ఉదయం 10 గంటల 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు.

చిన్నచింతకుంటలో 4 క్లస్టర్లు ఏర్పాటు

చిన్నచింతకుంట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. లాల్‌కోట క్లస్టర్‌లో లాల్‌కోట, పల్లమర్రి, బండర్‌పల్లి, ఫర్దిపూర్, గోప్యానాయక్‌తండా, వడ్డెమాన్ క్లస్టర్‌లో వడ్డెమాన్, చిన్న వడ్డెమాన్, దమగ్నాపూర్, నెల్లికొండి, సీతారాంపేట, చిన్నచింతకుంట క్లస్టర్‌లో చిన్నచింతకుంట, ఏదులాపూర్, మద్దూరు, ఉండ్యాల, అమ్మాపూర్ క్లస్టర్‌లో అమ్మాపూర్, గూడూరు, కురుమూర్తి, అల్లిపురం అభ్యర్థులు నామినేషన్లు సమర్పించాలి.

మిడ్జిల్‌లో 7 క్లస్టర్లు

మిడ్జిల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలో సర్పంచుల ఎన్నికలకు సంబంధించి ఏడు క్లస్టర్లు ఏర్పాటు చేశారు. వస్పుల క్లస్టర్‌లో వస్పుల, భైరంపల్లి, కొత్తపల్లి, లింబ్యాతండా, వల్లభరావుపల్లి, అయ్యవారిపల్లి క్లస్టర్‌లో అయ్యవారిపల్లి, చిలువేరు, రాణిపేట, వెలుగొమ్ముల, మిడ్జిల్ క్లస్టర్‌లో మిడ్జిల్, పెద్దగుండ్లతండా, వాడియాల, మున్ననూర్, క్లస్టర్‌లో మసిగుండ్లపల్లి ఈదులబాయితండా, వేముల, చౌటకుంటతండా, దోనూర్ క్లస్టర్‌లో దోనూర్, కంచనపల్లి, సింగందొడ్డి, మంగళిగడ్డతండా, బోయిన్‌పల్లి క్లస్టర్‌లో బోయిన్‌పల్లి, మల్లాపూర్, కొత్తూరు నామినేషన్లు దాఖలు చేయాలి.

పాలమూరు మార్కెట్‌కు 1,384 క్వింటాళ్ల ధాన్యం

పాలమూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కు శనివారం 1,384 క్వింటాళ్ల ధాన్యం వచ్చిందని మార్కెట్ కార్యదర్శి విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి హంస 210 సంచులు (84 క్వింటాళ్లు) రాగా, గరిష్ఠంగా రూ.2,590, కనిష్ఠంగా రూ.1,911, మాడల్ ధర రూ.2,519 పలికింది. ఆర్ఎన్ఆర్ 3138 సంచులు (1255 క్వింటాళ్లు) రాగా, గరిష్ఠంగా రూ.2,795, కనిష్ఠంగా రూ.1,800, మాడల్ ధర రూ.2,792, వరి సోన 100 సంచులు (40 క్వింటాళ్లు) రాగా, గరిష్ఠ, కనిష్ఠంగా రూ.1,909, రాగులు 2 క్వింటాళ్లు రాగా, గరిష్ఠ, కనిష్ఠంగా రూ.3,490 పలికింది.

ఆర్ఎన్ఆర్ క్వింటాలుకు గరిష్ఠంగా రూ.2,644

దేవరకద్ర, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : దేవరకద్ర మార్కెట్‌లో శనివారం ధాన్యం క్రయ విక్రయాలు కొనసాగాయి. ఆర్ఎస్ఆర్ 682 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు గరిష్ఠంగా రూ.2,644, కనిష్ఠంగా రూ.2,377 పలికినట్లు మార్కెట్ అధికారి జయశ్రీ తెలిపారు. అదే విధంగా పెద్ద హంస 68 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు గరిష్ఠంగా రూ.1,949, కనిష్ఠంగా రూ.1,929 పలకగా, పెద్ద సోనా 184 క్వింటాళ్లు విక్రయానికి రాగా, క్వింటాలుకు గరిష్ఠంగా రూ.2,301, కనిష్ఠంగా రూ.2,195 పలికింది.

బీసీలు సత్తా చాటాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలని ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కో ఆర్డీనేటర్ డాక్టర్ వేణుకుమార్ శనివారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. కనీసం 22 శాతం కూడా బీసీలకు రిజర్వేషన్ అమలు కాలేదని, బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

ఘనంగా మాతృ సమ్మేళనం

జడ్చర్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల మునిసిపాలిటీ బాదేపల్లి సరస్వతి శిశు మందిరం ఆధ్వర్యంలో శనివారం సప్త శక్తి సంఘం రెండో సమావేశాన్ని కావేరమ్మపేటలోని పోచమ్మగుడి సమీపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా మాతృశక్తి సహ సంయోజక్ లావణ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పద్మలీల, హైమావతి, కృష్ణయ్య, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, సత్యరెడ్డి, ప్రధానాచార్యుడు వెంకటయ్య పాల్గొన్నారు.

యువకులకు కౌన్సెలింగ్

మహబూబ్‌నగర్ న్యూటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలోని షీ టీం సిబ్బంది మహిళల భద్రత, బాలికల రక్షణ, ఈవ్ టీజింగ్ నిరోధక చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టారు. వారం రోజుల నుంచి టౌన్‌లోని పార్కులు, పాఠశాలలు, కాలేజీల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ మైనర్లకు మాయమాటలు చెప్పి వారిని ఒంటరి, ఏకాంత ప్రదేశాలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న 9 మంది యువకులను గుర్తించి, వారిని అడ్డుకున్నారు. శనివారం వన్‌టౌన్ స్టేషన్‌లోని మహిళా స్టేషన్‌కు వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మైనర్ బాలికలతో అసభ్యంగా ప్రవర్తించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలు భవిష్యత్‌లో మీ కెరీర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

రైతు జేబుకు చిల్లు

▸ వరి కోతకు అదనపు ఖర్చులు

▸ గతంలో గంటలో ఎకరా కోత.. ప్రస్తుతం రెండు గంటలు



గాధిర్యాలలో పంటను కోస్తున్న హార్వెస్టర్

గండీడ్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : వరుస తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతినగా, మిగిలిన పంటల నూర్పిడికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వరి పంట కోతకు వచ్చినా.. పొలాలు బురదతో పచ్చిగా ఉండడంతో పంట కోసేందుకు హార్వెస్టర్లు రావడంలేదు. ఒక వేళ వచ్చినా గంటలో కోయాల్సిన ఎకరం పొలం రెండు గంటలపైనే పట్టడంతో రైతుకు ఖర్చు రెండింతలు అవుతోంది. దీంతో పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భారంగా మారిన వరి కోతలు

వానాకాలం సీజన్ మొత్తం వర్షాలు అధికంగా కురవడంతో పంట పొలాల్లో నీరు నిలిచింది. పంట కోతకు వచ్చి 20 రోజులు దాటినప్పటికీ తడి ఆరడం లేదు. మళ్లీ తుఫాను వస్తే పంట చేతికి వచ్చేది రాదని భావించిన రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో పంటను కోయిస్తున్నారు. ఈ క్రమంలో ఎకరాకు రూ.3000 అయ్యే ఖర్చు కాస్త రూ.6 వేలు అవుతోంది. ఉమ్మడి గండీడ్ మండలంలో దాదాపు 25 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. పంట ఒకే సారి కోతకు రావడంతో హార్వెస్టర్లు దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోతకు రెట్టింపు ఖర్చు...



రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశాను. గతంలో చేను కోసేందుకు హార్వెస్టర్‌కు రూ.6000 ఖర్చు అయ్యేది. ప్రస్తుతం పొలాలు బురదగా ఉండడంతో హార్వెస్టర్ దిగబడి సమయం ఎక్కువై రూ.15 వేలు ఖర్చు అయ్యింది.

\- అంజ్యానాయక్, ముందలితండా

హార్వెస్టర్లు దొరకడం లేదు..



రెండు ఎకరాల్లో వరి సాగు చేశాను. పంట కోతకు వచ్చి 15 రోజులైంది. అప్పటి నుంచి వరి కోత మిషను కోసం తిరుగుతున్నా దొరకడంలేదు. మళ్లీ తుఫాను ఉందంటున్నారు. వర్షాలు పడితే పంట చేతికొచ్చే పరిస్థితి లేదు.

\- కృష్ణయ్య, గాధిర్యాల

నియామక ఉత్తర్వులు అందజేయాలి



నియామక ఉత్తర్వులను పరిశీలిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పీవో, ఓపీవోల నియామక ఉత్తర్వులు అందజేయాలని కలెక్టర్ విజయేందిరబోయి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో మొదటి ర్యాండమైజేషన్ ద్వారా పీవో, ఓపీవోల నియామక ఉత్తర్వులు జనరేట్ చేశారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం 14 జత చేసి అందజేయాలని, ఫారం 14 పూరించిన వాటిని డీపీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జెడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో వెంకట్‌రెడ్డి, ఆర్డీవో నవీన్ ఉన్నారు.

నామినేషన్ కేంద్రాల తనిఖీ

నవాబ్‌పేట/మహబూబ్‌నగర్ రూరల్ : మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రంతో పాటు మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఫత్తేపూర్ క్లస్టర్‌ని భవానితండా, లాల్యానాయక్‌తండా, తువ్వగడ్డ తండాను కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించి, ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల నియమావళికి లోబడి నడుచు కోవాలన్నారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి నివేదికలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాములు, డీసీ సువర్ణ, ఎస్ఐ విక్రం పాల్గొన్నారు.

ఓపెన్ పది, ఇంటర్‌లో చేరేందుకు మరో అవకాశం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సార్వత్రిక విద్యపీఠం ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు డిసెంబరు 7వ తేదీ చివరి అవకాశం అని ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అపరాధ రుసుముతో పాఠశాల విద్యాశాఖ తెలంగాణ సార్వత్రిక పీఠం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

నో డ్యూస్ కోసం లబ్ధిదారులు పన్నుల చెల్లింపు

మహబూబ్‌నగర్ రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : సర్పంచులు, వార్డు మెంబర్లకు నామినేషన్లు వేసేందుకు గ్రామ పంచాయతీల్లో తమ పేరు మీద ఉన్న పన్నులు చెల్లించి నో డ్యూ సర్టిఫికెట్ పొందాలని ఎన్నికల నిబంధన ఉంది. ఈ క్రమంలో శనివారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని ఏడు క్లస్టర్లలో అభ్యర్థులు పన్నులు చెల్లించి సర్టిఫికెట్స్ పొందారు.

తహసీల్దార్ కార్యాలయం చుట్టూ అభ్యర్థులు

హన్వాడ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : సర్పంచు, వార్డు సభ్యుల కోసం పోటీ చేసే అభ్యర్థులు కుల ఇతర సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయం, మీ సేవ చుట్టూ తిరుగుతున్నారు. మండలంలోని రెండో విడతలో ఎన్నికలు జరగనుండగా 35 గ్రామ పంచాయతీలకు సర్పంచు, వార్డులుగా పోటీ చేసే అభ్యర్థుల పోలీస్ స్టేషన్ నుంచి కేసులు లేనట్లు సర్టిఫికెట్, కొత్త బ్యాంక్ అకౌంట్ కోసం బ్యాంక్ చుట్టూ తిరుగుతున్నారు.

బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నదే బీజేపీ, బీఆర్ఎస్



మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి జహీర్ అక్తర్

మహబూబ్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో పనిచేశారని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ అన్నారు. బీసీ కమిషన్ ద్వారా సమగ్ర కుటుంబ సర్వే చేయించి అన్ని పార్టీల ఆమోదంతో అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేసి గవర్నర్, కేంద్ర ప్రభుత్వానికి పంపించారని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందం చేసుకుని రిజర్వేషన్లను అడ్డుకున్నారని విమర్శించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రెండు పార్టీల నాయకులు బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వవద్దన్న ఉద్దేశ్యంతో కోర్టులో కేసు వేశారన్నారు. 2019లో తెలంగాణలో బీసీలకు 22.78 శాతం రిజర్వేషన్లు ఇస్తే ఇప్పుడు 21.39 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చారని, బీఆర్ఎస్ మాత్రం 17 శాతం ఇచ్చారని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బెక్కరి అనిత, సీజె బెనహర్, రాములుయాదవ్ పాల్గొన్నారు.

టంకరలో అధికారుల పర్యటన

హన్వాడ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఆయా దిన పత్రికల్లో టంకర సర్పంచు ఏకగ్రీవానికి రూ.కోటి బేరం అనే వార్త ప్రచురితం కావడంతో శనివారం మండల ఎన్నికల నోడల్ అధికారి, తహసీల్దార్ కిష్యానాయక్, ఎస్ఐ వెంకటేష్, ఫ్లైయింగ్ స్కాడ్ బృందం పర్యటించి గ్రామస్థులతో మాట్లాడారు. సర్పంచు, ఉప సర్పంచు, వార్డు సభ్యుల ఎన్నికకు వేలం పాట నిర్వహించొద్దని సూచించారు. పత్రికల్లో వచ్చిన వార్త నిజం కాదని అధికారులు తెలిపారు.

'కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది'

పాలమూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఏమైందని బీసీ మేధావుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీసీ మేధావుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చకుండా ఎన్నికలకు పోవటం దారుణమైందన్నారు. కాంగ్రెస్‌లో పని చేస్తున్న బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులకు ఇది చెంప పెట్టులాంటిదన్నారు. స్థానిక ఎన్నికల్లో జనరల్‌లో బీసీలకు నిలబడి సత్తాచాటాలన్నారు. సమావేశంలో పాండురంగం, మల్లికార్జున్, రాజేందర్, శ్రీనివాసులు, మహేష్ పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

మూసాపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అడ్డాకుల మండలం జాతీయ రహదారి శాఖాపూర్ టోల్‌ప్లాజా వద్ద ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం వాహనాలను విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఎన్నికల నియమావళి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందు జాగ్రతగా పరిశీలించారు. మూసాపేట మండల కేంద్రంలోని వేముల స్టేజీ, జానంపేట వద్ద మూసాపేట ఎస్ఐ వేణు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు.

ఎంబీసీ కళాశాలలో శ్రమదానం

మహబూబ్‌నగర్ న్యూటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఎంబీసీ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులు, ప్రిన్సిపాల్ తిమోతి ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. కళాశాల మైదానంలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు. కార్యక్రమంలో రెవరెండ్ ఆశీర్వాదం, రెవరెండ్ జీకే రూఫస్, ఏ టైటస్ రాజేందర్, జీజీ యోనా, మారడోనా, ఎంఎస్ జేవియర్, శాంతిదాత, డేవిడ్, దేవదాసు, పరంజ్యోతి, ఏఎస్ గిద్యోను, ఎంఎస్ హ్యాపిపాల్ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర కల సాకారం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కుమారస్వామి

పాలమూరు యూనివర్సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్వీ పీయూ కన్వీనర్ గడ్డం భరత్ బాబు అన్నారు. శనివారం పాలమూరు యూనివర్సిటీలోని మెయిన్ గేట్ సమీపంలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆయన మాట్లాడారు. 2009 నవంబరు 29న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అలగనూరు చైరస్తా దగ్గర తెలంగాణ వచ్చుడో - కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో ఆమరణ దీక్షకు శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కుమారస్వామి సాయుధ రైతాంగ పోరాటం నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమ నేపథ్యం, కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రలు, ఉద్యమ ఘట్టాల గురించి వివరించారు. డాక్టర్ భూమయ్య, డాక్టర్ రవికుమార్, బీఆర్ఎస్వీ నాయకులు రాకేష్, శివ, వెంకటేష్ పాల్గొన్నారు.

విజయవంతమైన రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న సూపరింటెండెంట్

మహబూబ్‌నగర్ వైద్యవిభాగం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మోటార్ లైన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. యూనియన్ ఆధ్వర్యంలో జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు ఈ రక్తదానం చేశారు. జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించగా, 52 మంది రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనరల్ ఆసుపత్రికి పేదవాళ్లే వస్తారని, రక్తం తక్కువగా వస్తున్న గర్భిణులు, రోడ్డు ప్రమాదాలు జరిగి తీవ్ర రక్తస్రావమై ప్రాణాలు కోల్పోతున్న ఎంతో మందికి రక్తం అవసరం అవుతుందన్నారు. జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జిలు మధుసూదన్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, పట్టణ టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మురళిసాగర్, శేఖర్ పాల్గొన్నారు.

మోహిషా ఖాద్రీ గంధోత్సవం



మోహిషా ఖాద్రీ గంధోత్సవం నిర్వహిస్తున్న మత పెద్దలు

కోయిలకొండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని షేక్‌దావుద్ మోహిషా ఖాద్రీ గంధోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్‌దావుద్ ఇంటిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, గంధాన్ని ఊరేగింపుగా దర్గాకు వద్దకు తీసుకెళ్లి చాదర్‌తో అలంకరించారు. అన్నదానం అనంతరం ఖవ్వాలి నిర్వహించారు. కార్యక్రమంలో మహ్మద్ అమీర్, మహ్మద్ జాఫర్, మహ్మద్ రవూఫ్, షేక్ రుస్తుమ్, జుబేర్, సోహేల్, ఇర్ఫాన్, సమ్మద్, అబ్దుల్ రహీర్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

▸ జిల్లా ప్రిన్సిపల్ న్యాయాధికారి కల్యాణ్ చక్రవర్తి



మాట్లాడుతున్న జిల్లా ప్రిన్సిపల్ న్యాయాధికారి కల్యాణ్ చక్రవర్తి

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం), నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత సమాజంలో గుండెపోటు బాధితులు పెరుగుతున్న నేపథ్యంలో సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రిన్సిపల్ న్యాయాధికారి కల్యాణ్ చక్రవర్తి అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జనరల్ ఆసుపత్రి సహకారంతో సీపీఆర్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మనిషికి గుండె పోటు వచ్చి ఇబ్బంది పడుతుంటే సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం జనరల్ ఆసుపత్రి డాక్టర్లు సీపీఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయాధికారి ఇందిర, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర, మత్తు విభాగాధిపతి డాక్టర్ మాధవి, డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి, ప్రేరణ, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో సూపర్‌మార్కెట్ దగ్ధం

▸ రూ.30 లక్షల ఆస్తినష్టం

మహబూబ్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని భగీరథకాలనీలో ఉన్న ట్రిపుల్ ఆర్ ఫేమస్ సూపర్‌మార్కెట్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. శనివారం ఉదయం 8 గంటల సమయంలో మూసి ఉన్న సూపర్ మార్కెట్ నుంచి పొగలు రావడంతో గమనించిన స్థానికులు బీకేరెడ్డికాలనీలో నివాసం ఉంటున్న యజమాని సరోజకు సమాచారం అందించారు. వారు దుకాణం తెరిచేలోపు పెద్ద ఎత్తున పొగలు కమ్ముకున్నాయి. అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా అగ్నిమాపక వాహనం చేరుకుని మంటలను అదుపుచేసింది. అప్పటికే వస్తుసామగ్రితో పాటు లేడీస్‌కార్నర్ వస్తువులు, గ్లాస్, డెకరేషన్ వస్తువులన్నీ కాలిపోయాయి. సీసీ కెమెరాలు, టీవీ, ఫ్రిజ్ పాడయ్యాయి. మునిసిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్ సందర్శించారు. రూ.30 లక్షల ఆస్తి నష్టపోయినట్లు దుకాణ యజమాని రూరల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



ఎన్నికల సామగ్రి అందజేస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

దేవరకద్ర (కౌకుంట్ల), నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : రెండో విడత పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్టేజీ 1 - ఆర్వోలకు, ఏఆర్వోలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్లు వేసే అభ్యర్థుల నుంచి అన్ని పత్రాలను సరి చూసుకోవాలన్నారు. మండలంలో రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 12 గ్రామ పంచాయతీలు, 106 వార్డులు ఉండగా, 6987 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. నామినేసన్లకు 5 క్లస్టర్లు కౌకుంట్ల, అప్పంపల్లి, దాసర్‌పల్లి, రేకులంపల్లి, పేరూర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నామినేషన్లకు సర్వం సిద్ధం

పంచాయతీ రెండో విడత ఎన్నికల సందడి మొదలైంది. దేవరకద్ర, కౌకుంట్ల మండలాల వ్యాప్తంగా 30 గ్రామ పంచాయతీలు ఉండగా సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషకు 12 క్లస్టర్లను ఏర్పాటు చేయగా, ఎంపీడీవోలు ఎన్నిలకు అంతా సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ల ఆర్వోలకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల సామగ్రి అందజేశారు.

ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

మహబూబ్‌నగర్ న్యూటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : అప్పన్నపల్లి ఆర్‌వోబీ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితులను న్యాయం చేస్తామని మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సీరాం అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వాసితులతో సమావేశమై మాట్లాడారు. తిరుమలహిల్స్ వద్ద బాధితులకు గతంలో ఇచ్చిన పట్టా సర్టిఫికెట్‌లు తీసుకొని విచారణ చేసి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అప్పన్నపల్లి మాజీ కౌన్సిలర్ రామాంజనేయులు, వెంకటేష్, నగేష్, శ్రీను, ఆంజనేయులు, యాదమ్మ, గోపమ్మ పాల్గొన్నారు.

సమాజంపై అవగాహన కలిగి ఉండాలి

జడ్చర్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ అక్షయ్‌దీప్ పేర్కొన్నారు. పట్టణంలోని న్యూ సన్‌రైజ్ హైస్కూల్‌లో శనివారం ప్రజా భద్రత - పోలీసు పాత్ర కార్యక్రమం నిర్వహించగా, ఆయన మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నతంగా ఎదగడానికి ఉపాధ్యాయుల సూచనలు పాటించాలన్నారు. బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం, బాల్య వివాహలు జరిపించడం నేరం అన్నారు. అనవసరమైన లింకులు ఓపెన్ చేయరాదని, ఓటీపీలు చెప్పరాదన్నారు. న్యూసన్‌రైజ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆయూబ్‌ఖాన్, షీటీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారులు ఎస్ఐ సుజాత, రజితకుమారి, జ్యోతి, అరుంధతిరెడ్డి, చంద్రనాయక్, బాలరాజు పాల్గొన్నారు.

మీ నిబద్ధత ప్రశంసనీయం : ఎస్పీ



ఏఎస్ఐ మల్లయ్య దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ

మహబూబ్‌నగర్ న్యూటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పోలీసు శాఖలో 35 ఏళ్లుగా విధి నిర్వహణలో మీరు చూపిన నిబద్ధత ప్రశంసనీయమని ఎస్పీ జానకి అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏఎస్ఐ మల్లయ్య పదవీ విరమణ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని శాలువా, పూలమాలతో సత్కరించారు. అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణ, ఏవో రుక్మిణి భాయి, ఇన్‌స్పెక్టర్ మగ్దూమ్ అలీ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది'

మహమ్మదాబాద్ నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని, అందుకే గ్రామాల్లో బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్‌కు చెందిన దిడ్డికాడి గోపాల్‌తో పాటు 120 మంది బీఆర్ఎస్‌లో చేరగా ఆయన గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అంతకు ముందు మహమ్మదాబాద్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గుర్రం రాజేశ్వర్‌తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.

'కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం పోయింది'

గండీడ్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసిందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. శనివారం మండలంలోని వెన్నచెడ్‌లో బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా సుజాత నామినేషన్ వేయగా ఆయన పాల్గొని, మాట్లాడారు. ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో విఫలమైందన్నారు. మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్కయ్య, బాలయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దశరథ్, రాములు పాల్గొన్నారు.

ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక సాయం



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందజేస్తున్న పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్

పాలమూరు యూనివర్సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు యూనివర్సిటీలో పనిచేసి ఈ మధ్యకాలంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు శనివారం పరిపాలన భవనంలోని వీసీ చాంబర్‌లో రూ.3,50,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను వీసీ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్‌బాబుతో కలిసి అందజేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన మొల్గర వినోద్ భార్య కల్పనకు, పీజీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన మద్వేష్ ఆత్రేయ భార్య విద్యావతికి, కొల్లాపూర్ పీజీ సెంటర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన భీమ్‌రాజ్ భార్య శిరీషకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాంపూర్ రవీందర్ తదదితరులు పాల్గొన్నారు.